ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 10 నవంబరు, 2026 | పేజీలు : 08

ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ నగేష్



ప్రజాపక్షం/మెదక్ : జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజావాణి దరఖాసులను వెంటనే పరిష్కరించాలి మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. సోమవారం ప్రజా వాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లోని సమావేవ మందిరంలో మొత్తం 52 దరఖాస్తులను స్వీకరించారు. అందులో భూ భారతి 17, ఇందిరమ్మ ఇండ్లు 11, పెన్షన్ 01, ఇతర 23 మొత్తం 52 ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ప్రజావాణి దర ఖాస్తులను తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని దరఖా స్తులకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

నూతన గ్రామశాఖ అధ్యక్షులను సన్మానించిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/హసన్‌పర్తి: హసన్‌పర్తి మండల పరిధిలో నూతనంగా నియమితులైన గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షు లను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఘనంగా సన్మానించి అభినం దించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతన గ్రామ శాఖ అధ్యక్షులకు ఎమ్మెల్యే శాలువాలు కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ...గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామశాఖ అధ్యక్షుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ వివరించాలని సూచించారు. ప్రజ లకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటిక ప్పుడు గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.నూతన బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తూ పార్టీకి, ప్రజలకు మధ్య వార ధిగా నిలవాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వా ములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అనం తసాగర్ గ్రామశాఖ అధ్యక్షులు కుమార్, మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, పెంబర్తి గ్రామశాఖ అధ్యక్షులు రమాదేవి, గుంటూరు పల్లె గ్రామశాఖ అధ్యక్షులు సతీష్, మల్లారెడ్డిపల్లి గ్రామశాఖ అధ్యక్షులు రాకేష్, బైరంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అనిల్, సిద్దాపూర్ గ్రామశాఖ అధ్య క్షులు రాకేష్, సూదన్నపల్లి గ్రామశాఖ అధ్యక్షులు ప్రశాంత్, హెచ్సిఎన్ తండా గ్రామ శాఖ అధ్యక్షులు నరేష్, సీతాన గరం గ్రామశాఖ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్,మండల ముఖ్య నాయకులు,సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీల పరిష్కారానికి చర్యలు




అదనపు కలెక్టర్ ఎన్. రవి

ప్రజాపక్షం/హనుమకొండ : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమ వారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్, హను మకొండ, పరకాల ఆర్డీవో కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వ హించారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వివిధ సమస్య లపై అందిన అర్జీలను అదనపు కలెక్టర్ స్వీక రించారు. జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 39 అర్జీలు అందగా, ఆర్డీవో కార్యాలయాల్లో 6 అర్జీలు, ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 39 అర్జీలు (మొత్తం అర్జీలు84)అందాయి.ఈ సంద ర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లా డుతూ ప్రజలు వివిధ సమస్యలపై అందించిన అర్జీల ను వేగవంతంగా పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో ఉండొద్దన్నారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, డి ఆర్ డి ఓ మేన శ్రీను, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వీర్ గాథ 6.0లో సత్తా చాటిన జనగామ

ప్రజాపక్షం/జనగామ : కేంద్ర మంత్రిత్వ శాఖ, విద్యా శాఖ సంయు క్తంగా నిర్వహించిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టు వీర్ గాథ 6.0లో జనగామ సత్తా చాటింది. అనే విద్యా వనరులు ఉన్న జిల్లాలను తలదన్నుతూ రాష్ట్ర స్థాయిలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తూ ప్రత్యేక గుర్తింపు సాధించి సబ్మిషన్లు, ఎంట్రిల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానం సాధించగా రిజిస్టేషన్లు, విద్యార్థుల భాగస్వామ్యంలో ద్వితీయ స్థానం సాధిం చింది. 07 నవంబర్ 2026 నాటి రాష్ట్ర స్థాయి గణాంకాల ప్రకారం 128 సబ్మిషన్లు, 113 ఎంట్రిలలో జనగామ జిల్లా రాష్ట్ర స్థాయిలోనే ప్రథమ స్థానంలో నిలవగా 47 రిజిస్టేషన్లలో ద్వితీయ స్థానాన్ని పొందింది. మొత్తం 1351 మంది విద్యార్థుల భాగస్వామ్యంతో రాష్ట్రం లోనే రెండు స్థానిలబడడం అందరికి ఆదర్శనీయం. గ్యాలంట్రీ అవా ర్డులు పొందిన వీర సైనికుల ధైర్య సహసాలు, త్యాగాలు, దేశ రక్షణలో వారు ప్రదర్శించిన అంకితభావం, దేశభక్తిని నేటి తరం విద్యార్థులకు పరిచయం చేయడమే వీర గాథ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశ్యం. చిన్నతనం నుండే విద్యార్థుల్లో దేశభక్తి, ఆతీయ సమైక్యత దేశ సేవాభావం ,పౌర బాధ్యతలు నైతిక విలువను పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా 3వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు కవితా రచన, వ్యాసరచన, చిత్రలేఖనం, పేయింటింగ్ వంటి సృజనాత్మకత పోటీలు నిర్వహిం చారు. ఈ నెల 12వ తేదీలోగా పాఠశాల స్థాయిలో పోటీలు నిర్వ హించి ప్రతి కేటగిరిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థి ఎంట్రిని మైగో పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. జిల్లా స్థాయిలో నలుగురు, రాష్ట్ర స్థాయిలో మొదటి ఎనమిది మంది, జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వంద మందిని సూపర్ 100గా ఎంపిక చేసి రాబోయే గణతంత్ర దినోత్సవం సందర్భంగా బహుమతులు అందజే స్తారు. మొదటి కేటగిరిలో మూడవ తరగతి నుండి ఐదవ తరగతి విద్యార్థులకు కవితలు, 150 పదాల వ్యాసరచన, డ్రాయింగ్/పెయిం టింగ్ ఉంటుంది. రెండో కేటగిరిలో 6వ తరగతి నుండి 8వ తరగతి వరకు కవితలు, 300 పదాల వ్యాసరచన, డ్రాయింట్, పేయింటింగ్, మూడ కేటగిరిలో 9,10వ తరగతి విద్యార్థులకు కవితలు, 750 పదాల వ్యాసరచన, డ్రాయింగ్, పేయింట్, నాల్గో కేటగిరిలో 11,12వ తరగతి విద్యార్థులకు కవితలు, వెయ్యి పదాల వ్యాసరచన, డ్రాయింగ్, పేయింటింగ్ ఉంటుంది. గ్యాలంట్రీ అవార్డు గ్రహితలకు ఆదర్శంగా తీసుకొని 'నా రోల్ మోడల్‌గ్యాలంట్రీ అవార్డు విజేత' దేశం కోసం అత్యున్నత త్యాగం చేసిన వీర సైనికుల జీవిత గాథలు, రాణి లక్ష్మి బాయి స్ఫూర్తి, 1957 తొలి స్వాతంత్ర్య సంగ్రామ వీర పోరాటం, భారత స్వాతంత్ర్య పోరాటంలో గిరిన తిరుగుబాట్ల పాత్ర తదితర అంశాలపై విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించవచ్చును. వీర సైనికుల జవిత గాథలను విద్యార్థులకు పరిచయం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం గ్యాలంట్రీ అవార్డ్స్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువ చ్చింది. వెబినార్లు, వర్చువల్, ముఖాముఖి అవగాహన కార్యక్రమాల దావరా వీరుల సహసాలు, విజయాలు, త్యాగాలను విద్యార్థులకు వివ రించనున్నారు. పరమవీరచక్ర అశోక మహావీర చంక్ర కీర్తి చక్ర వీర చక్ర, శౌర్య చక్ర వంటి అత్యున్నత గ్యాలంట్రీ అవార్డులు పొందిన వీరుల త్యాగాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడు స్ఫూర్తిదాయంగా నిలవను న్నాయి. మరింత మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొని జిల్లాను అన్ని విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలపాలని ఇల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ జా తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో జనగామ జిల్లా సాధించిన ప్రగతిని మరింత పెంపొదిస్తూ ప్రతి పాఠశాల నుండి విద్యార్థుల భావ స్వామ్యాన్ని పెంచాలని, పోటీల, నిర్వాహణ, ఎంట్రీల అప్‌లోడింగ్‌లో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని సూచించారు. విద్యార్థుల్లో దేశ భక్తి, క్రమశిక్షణ, సేవాభావం, త్యాగనిరతిని పెపొందించే వీర్ గాథ 6.0లో కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసి జనగామ జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేలా అందరు కష్టపడాలని కోరారు.



పంచాయతీ సిబ్బందికి రూ.15 లక్షల ప్రమాద బీమా

ప్రజాపక్షం/వేలేరు: గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సంక్షేమానికి పీచర గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రత్యేక చొరవ తీసుకుంది. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ప్రతి సిబ్బందికి రూ.15 లక్షల చొప్పున ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తూ, తపాలా శాఖ ద్వారా వార్షిక ప్రీమియం సోమవారం అందించినట్లు గ్రామ సర్పంచ్ మరిజె అనిత నరసింహారావు తెలిపారు.ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా సిబ్బంది ప్రమాదవశాత్తు అనుకోని సంఘటనలకు గురైతే, వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా అండగా నిలవాలనే సదుద్దేశంతోనే ఈబీమా సౌకర్యాన్ని కల్పించినట్లు వివరించారు. గ్రామాభివృద్ధిలో పంచాయతీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ, ఇతర గ్రామ సేవల్లో నిరంతరం శ్రమిస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.పంచాయతీ సిబ్బంది సేవలను ఈసందర్భంగా సర్పంచ్ అభినందించారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ మరిజే అనిత నరసింహారావు, ఉపసర్పంచ్ గుడికందుల ప్రశాంత్,పంచాయతీ కార్యదర్శి జితేందర్ రెడ్డి తపాలా శాఖ అధికారి శ్రవణ్ కుమార్ , కారోబార్ నోముల రమేష్, వార్డు సభ్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్‌తో పాటు కాశీబుగ్గలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కూడా చైర్మన్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు మొహమ్మద్ అయాజ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు శేఖర్ రావు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మెన్ సిలువేరు శ్రీనివాస్,43వ డివిజన్ అధ్యక్షులు రాజ్ కుమార్,సీనియర్ నాయకులు మన్నే బాబురావు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పులలో

ప్రజాపక్షం/దేవరుప్పుల: తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు దావెర అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, బీసీ, కిసాన్, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగరాజు, గణేష్, సుధాకర్ రెడ్డి, సజ్జన్, పురుషోత్తం, విద్యాసాగర్, మహేందర్, యాకస్వామి, రమేష్, టి రమేష్, దేవేందర్, శ్రీనివాస్, సావిత్రి, గంగరాజు, కుమార్, నర్సింగరావు, పాల్గొన్నారు.

అన్నప్రసాద వితరణ మహా సంకల్పం



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : ధరలు తారాస్థాయికి చేరికిలో బియ్యం 60 రూపాయల నుండి 92 రూపాయలకు పెరిగినా క్రమం తప్పకుండా ఖర్చును లెక్కచేయకుండా అన్న ప్రసాద వితరణ చేయడం మహాసంకల్పమని సీనియర్ పిటిఐ జర్నలిస్ట్, సీనియర్ ఐజేయూ నాయకులు దాసరి కృష్ణా రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండలోని బాలసముద్రంలో శ్రీ భద్రకాళీ వీరభద్ర సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అమావాస్య అన్నప్రసాద వితరణను ప్రారంభించి అన్న ప్రసాద వితరణ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నం పర బ్రహ్మ స్వరూపమని, ఆకలితో ఉన్నవారికి అన్న ప్రసాద వితరణ చేయడం మహాసంకల్ప బలమని అన్నారు.అత్యంత ప్రాశస్త్యం కలిగిన దీపావళి (ఆశ్వయుజ) అమావాస్య రోజున నాకు ఈ అవకాశం దక్కడం మరిచిపోలేని అనుభూతిగా భావిస్తున్నానన్నారు. సీనియర్ పాత్రికేయులు పిన్నా శివకుమార్ వారి తండ్రి పిన్నా చంద్రశేఖరం జ్ఞాపకర్థం స్వీట్స్ వితరణ చేశారు.శ్రీ భద్రకాళి వీరభద్ర సేవా సమితి గత మూడు సంవత్సరాలుగా ప్రతి నెల అమావాస్య నాడు అన్న ప్రసాద వితరణ చేపట్టడం సామాజిక బాధ్యతగా నడిపిస్తున్న తీరును చూసి గర్వపడుతున్నాని,ఆకలితో ఉన్న పేద ప్రజలకు అన్న ప్రసాద వితరణ దాతృత్వానికి మారుపేరుగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ,తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హనుమకొండ జిల్లా కోశాధికారి లయన్ డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, చొల్లేటి శ్రీధర్, రిటైర్డ్ హెడ్మాస్టర్ నారాయణ రెడ్డి, రిటైర్డ్ సెక్రటేరియట్ అధికారి చోల్లేటి చంద్రశేఖర్ , నల్ల దిలీప్ కుమార్,పొడిచెట్టి రమేష్, సంఘసేవకులు సత్యనారాయణ రెడ్డి, పాల్గొన్నారు.

ఎన్ఐహెచ్‌లో సాయి కృష్ణ సీటు సాధించడం అభినందనీయం



ప్రజాపక్షం/హసన్‌పర్తి: ప్రతిష్టాత్మక మైన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిలో(ఎన్ ఐ హెచ్)లో సీటు సాధించిన పాలకుర్తి సాయి కృష్ణను వర్ధన్నపేట శాసనసభ్యుడు విశ్రాంత ఐపీఎస్ అధికారి నాగరాజ్ అభినందించారు.హనుమ కొండ జిల్లా హసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామానికి చెందిన యువ వైద్యుడు పాలకుర్తి సాయికృష్ణ ప్రతిష్టాత్మకమైన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి (ఎన్ఐహెచ్)లో ఎండీ సీటు సాధించిన సందర్భంగా సాయి కృష్ణ తన తల్లి దండ్రుల తో కలిసి వర్ధన్నపేట శాసనసభ్యుడు విశ్రాంత ఐపీఎస్ అధికారి కే ఆర్ నాగరాజును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాయి కృష్ణ తో పాటుగా ఆయన తల్లిదండ్రులు పాలకుర్తి కళ్యాణి రమేష్ లను శాలువాతా ఘనంగా సత్కరించి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో కష్టపడి చదివి జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన విద్యా సంస్థలో ఎండీ సీటు సాధించడం సాధారణ విషయం కాదన్నారు. సాయి కృష్ణ పట్టుదల, కృషితో పాటు తల్లిదండ్రుల త్యాగం, గురువుల ఆశీస్సులు ఈ విజయానికి కారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మంచి వైద్యుడిగా ఎదిగి పేద ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.సాయికృష్ణ విజయానికి సహకరించిన మాజీ సర్పంచ్ చిర్ర సుమలత, విజయ్ కుమార్, ఉపసర్పంచ్ కాందారి ప్రదీప్ లకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యువకులు గ్రామ ప్రజలు పాల్గొని సాయికృష్ణను అభినందించారు.

మల్లికాంబ చిన్నారులతో దీపావళి వేడుకలు



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులతో భావన రైస్ కంపెనీ చైర్మన్ జె. సుధీర్ దీపావళి వేడుకలు నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ వేడుకల్లో చిన్నారులతో కలిసి దీపాలు వెలిగించి, బాణసంచా కాల్చి పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారుల నిత్యావసరాల కోసం బియ్యాన్ని విరాళంగా అందజేశారు.ప్రముఖ సామాజిక మాధ్యమ ప్రభావశీలి లోకేష్‌తో కలిసి సుధీర్ చిన్నారులతో ఆత్మీయంగా గడిపారు. వారికి ప్రత్యేక విందు ఏర్పాటు చేసి, వారితో కలిసి భోజనం చేశారు. మిఠాయిలు పంచి చిన్నారులను ఆనందపరిచారు. మల్లికాంబ సంస్థ అందిస్తున్న సేవలను అభినందించిన సుధీర్, భవిష్యత్తులోనూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.గత 25 ఏళ్లుగా మల్లికాంబ సంస్థ మానసిక వైకల్యం, వినికిడి లోపం, ఆటిజం, ఇతర అభివృద్ధి సంబంధిత సమస్యలున్న చిన్నారులకు ప్రత్యేక విద్య, చికిత్స, భౌతిక చికిత్స, వృత్తి విద్య, వసతి, పునరావాస సేవలు అందిస్తోంది. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకురాలు, ప్రధాన కార్యదర్శి బండా రామలీల, కొడం కళ్యాణ్, ప్రొఫెసర్ పద్మ, సదానందరావు పాల్గొన్నారు.

దీపావళి సంబరాల్లో పాల్గొన్న కార్పొరేటర్ శ్రీమాన్



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు 5వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పోతుల శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో డివిజన్ లోని దాసరి వాడ ప్రాంతంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా 5వ డివిజన్ ప్రజలందరికీ. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న ప్రతి ఒక్కరికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు సోమ కరుణశ్రీ, మహిళా నాయకురాలు మెట్టుపల్లి రాణి, దాసరి రాజేశ్వరి, సీనియర్ నాయకులు దండ్రె రమేష్, ముప్పిడి శ్రావణ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇల్లు... దీపాల వెలుగులు



ప్రజాపక్షం/కమలాపూర్: గూడు లేని ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించాలని ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో భాగంగా హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలో కమలాపూర్, పైలట్ ప్రాజెక్ట్ అయినటువంటి దేశరాజపల్లిలో చేపట్టిన మా ఇందిరమ్మ ఇంటిలో దీపావళి పండుగ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి గుండె బాబుతో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ పాల్గొని ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చినటువంటి ఇందిరమ్మ ఇండ్లలో దీపాలు వెలిగించి దీపావళి పండుగ జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ నరేష్, కమలాపూర్ ఈవో శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ మిట్టపల్లి మహేశ్వరి కుమార్, కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతి ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, డాక్టర్ మౌటం కుమారస్వామి, మాట్ల రమేష్, పోడేటి భిక్షపతి, పెరుమాండ్ల పరుశరాములు, మార్కెట్ డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, జనగాని శివకృష్ణ, చెప్తే విజయేందర్, ఆకినపల్లి భిక్షపతి, కిన్నెర కృష్ణమూర్తి, కెత్తే రవి, పుల్ల ఐలయ్య, ఇస్తారి, పల్లె సమ్మిరెడ్డి, గంధసిరి అనిల్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైన్స్ ఎదుట ఘర్షణ.. యువకుడికి గాయాలు

ప్రజాపక్షం/వేలేరు: వేలేరు మండల కేంద్రంలోని తిరుమల వైన్స్ ఎదుట ఈ నెల 8న జరిగిన ఘర్షణలో లోక్య తండాకు చెందిన మూరావత్ నవీన్ గాయపడ్డాడు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరిపై కేసు నమోదు చేసి, తహసీల్దార్ ఎదుట బైండ్‌ఓవర్ చేసినట్లు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 8న సాయంత్రం లోక్య తండాకు చెందిన లావుద్య తిరుపతి, కమ్మరిపేటకు చెందిన మాలోతు దయాకర్‌లు బీరు సీసాతో లోక్యతండాకు చెందిన నవీన్‌పై దాడి చేసినట్లు బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు ఆధారంగా ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ఘర్షణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పుస్తెలతాడు అపహరించేందుకు ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులు అరెస్టు

ప్రజాపక్షం/లింగాలఘణపురం: పుస్తెలతాడు అపహరించేందుకు ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపించామని సబ్ ఇన్స్పెక్టర్ కే కిషోర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని నెల్లుట్ల గ్రామంలోని శివారులో 28/10/2026 రోజున పత్తి చేనులో పనిచేస్తున్న మహిళ మెడలోని బంగారు పుస్తెలతాడును అపహరించేందుకు ఇద్దరు వ్యక్తులు ప్రయత్నించారు. వారు హైదరాబాదులోని చైతన్యపురి ప్రాంతానికి చెందిన గోకారపు ఉపేందర్ పాలమాకుల విష్ణు వీరిద్దరూ కలిసి డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో దొంగతనానికి పాల్పడడానికి ముందుగా నిశ్చయించుకున్నారు. 28 తేదీన ఆర్ఎస్ 200 పల్సర్ మోటార్ సైకిల్ పై జనగామ కు చేరుకొని నెల్లుట్ల గ్రామ శివారు ప్రాంతాలలో తిరుగుతూ ఒంటరిగా ఉన్న మహిళను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిసింది. మధ్యాహ్న సమయంలో నెల్లుట్ల గ్రామ శివారులోని పత్తి చేనులో పనిచేస్తున్న ఒక మహిళను గుర్తించి ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడును అపహరించేందుకు ప్రయత్నించారు. మహిళా గమనించి గట్టిగా కేకలు వేయడంతో అక్కడినుండి పారిపోయినట్లు విచారణలో వెళ్లడైందని వారు అన్నారు. పోలీసులు సాంకేతిక ఆధారాలను సేకరించి ఈ కేసులో నిందితులను గుర్తించారు. నిందితుడు ఉపేందర్ వద్ద నుంచి నల్ల రంగు పన్ ప్లస్ ఫోనును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఉపయోగించిన పల్సర్ మోటార్ సైకిల్ ఆర్ఎస్ 200 ను స్వాధీనం చేసుకున్నారు.

కేసు చేదనలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ కిషోర్ ఏఎస్ఐ సల్మాన్ భాష, కానిస్టేబుల్ లు అనుదీప్ వేణుగోపాల్ ని, రఘునాథ్ పల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి వేణు వారిని అభినందించారు.

ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి: గ్రామీణ ప్రాంతాలలో పొలాలలో పని చేసే మహిళలు అప్రమత్తంగా ఉండాలని అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా గ్రామాలలో సంచరిస్తే పోలీసులకు సమాచారం అందజేయాలని పోలీసులు సూచించారు. ప్రజల భద్రతలకు పోలీసులు నియంత్రం కృషి కృషి చేస్తున్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు



ప్రజాపక్షం/భూపాలపల్లి : ప్రజావాణిలో ప్రజలు సమస్యలు పరిష్కరించాలని చేసిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 26 అర్జీలు అందినట్లు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల సమస్యలపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. స్వీకరించిన ప్రతి అర్జీని వెంటనే సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్‌మెంట్ చేస్తున్నామని, అర్జీలపై తీసుకున్న చర్యలు మరియు పరిష్కార స్వభావాన్ని తప్పనిసరిగా ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పరిష్కారంలో నిర్లక్ష్యం వహించొద్దని ఆయన స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ హరికృష్ణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతు మేళా విజయవంతం చేయాలి

ప్రజాపక్షం/పాలకుర్తి: నేడు జనగామ జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి రైతు మేళాను విజయవంతం చేయాలని మండల వ్యవసాయాధికారి విద్యాకర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆత్మ (అగ్రికల్చర్ టెక్నాలజీ మెనేజ్‌మెంట్ అథారిటీ) ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ జిల్లా స్థాయి రైతు మేళ నిర్వహించబడుతుందని తెలిపారు. జిల్లా స్థాయి రైతు మేళాలలో ప్రస్తుతం ఉన్న ప్రతి కూల వాతావరణ పరిస్థితులను తట్టుకునే వివిధ రకాల పంట నూతన వంగడాల విశిష్టత, ప్రదర్శనతో పాటు వ్యవసాయంలో డ్రోన్ల ఆధునిక వ్యవసాయ యంత్రాల వినియోగంపై అవగాహన కల్పిస్తు బిందు, తుంపర సేద్యం వంటి నీటి పొదుపు పద్ధతులు, వీటి కోసం ప్రభుత్వాలు అందిస్తున్నటువంటి రాయితీ వివరాల గురించి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా శాస్తవేత్తలతో రైతుల ముఖాముఖి కార్యక్రం నిర్వహించబడుతుందని ఈ రైతు మేళాను మండలంలోని ప్రజా ప్రతినిధులు, రైతులు అధిక సంఖ్యలో హాజరై ఈ మేళాను విజయవంతం చేయాలని కోరారు.

లిబర్టీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

ప్రజాపక్షం/కాళేశ్వరం: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం సోమవారం లిబర్టీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బెంచీలు విరాళంగా అందించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు గంటల తరబడి నిలబడి ఇబ్బంది పడుతున్న తీరును గమనించి ప్రజా సేవ దృక్పథంతో బెంచీలను అందించినట్లు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ... భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం చేపట్టనున్నట్లు,సమాజ సేవలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లిబర్టీ యూత్ అసోసియేషన్ సభ్యులు లేతాకరి ప్రవీణ్, లేతాకరి పవన్, చకినారం శంకర్,వంశీ,రాము పాల్గొన్నారు.

అసైన్డ్ భూముల కబ్జా..దొంగ పట్టాలతో లబ్ధి



ప్రజాపక్షం/వెంకటాపూర్ : మండలంలోని జవహర్ నగర్ గ్రామ శివారులో గల 368, 341, 441 సర్వే నంబర్లలోని అసైన్డ్ భూమిని ములుగు మండలం జంగాలపల్లికి చెందిన ఓ వ్యక్తి గత కొన్నేళ్ల క్రితం సుమారు 50 ఎకరాల వరకు కబ్జా చేసి దొంగ పట్టాలు పొందాడని వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బేతి సతీష్ యాదవ్ ఆరోపించాడు.ఈ మేరకు ఆయన సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో ఆయన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడారు. అసైన్డ్ భూముల కబ్జా వ్యవహారంపై అప్పట్లో పలు వార్తా కథనాలు రావడంతో అప్పటి ఉమ్మడి వరంగల్ జిల్లా జాయింట్ కలెక్టర్ వాకాటి కరుణ స్పందించి, జవహర్ నగర్ భూములపై పరిశీలన చేపట్టినట్లు తెలిపారు . ఆ విచారణలో అసలు విషయం వెలుగులోకి రావటం తో సదరు వ్యక్తి ఆక్రమించిన భూమి లో నుండి అతని పేరు మీద ఉన్న కొంత భూమిని అప్పట్లోనే అధికారులు స్వాధీనం చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు.అయినప్పటికీ మిగతా 45 ఎకరాల భూమిని అతగాడు తన కుటుంబ సభ్యులు, బంధువుల పేరు మీద దొంగ పట్టాలు పొంది ఉన్నాడని ఆయన ఆరోపించారు .అట్టి భూమిపై రైతు బంధు తీసుకోవడంతో పాటు, బ్యాంకుల్లో పాస్ బుక్స్ తాకట్టు పెట్టి లోన్ సైతం పొందినట్లు ఆయన తెలిపారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సదరు సర్వే నంబర్లలో విచారణ చేపట్టి, అసైన్డ్ భూమిని కబ్జా చేసుకుని లబ్ధి పొందుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవడంతో పాటు, ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని అధికారులను కోరారు.ఏది ఏమైనప్పటికి ఈ సారైనా అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి, బినామీ పట్టాలను రద్దు చేసి, అసైన్డ్ భూమిని స్వాధీనం చేసుకుంటారా, లేక కాలయాపన చేస్తారా అనేది వేచి చూడాల్సిందేనని పలువురు చర్చించుకుంటున్నారు.

భూపాలపల్లి అభివృద్ధికి నిరంతర కృషి



ప్రజాపక్షం/భూపాలపల్లి: భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అక్కడే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు పండుగ వాతావరణంలో వేడుకలు జరిపి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయం స్థానిక శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ ప్రజాసేవలో కొనసాగాలని స్వామివారిని ప్రార్థించారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దాట్ల శ్రీను, నాయకులు ఇస్లావత్ దేవన్, జిల్లా ఉపాధ్యక్షులు భువన సుందర్, లక్ష్మి, శ్రీహరి, కౌన్సిలర్లు బొడ్డు అశోక్, బడితల స్వామి, అరుణ్ రావు, పొన్నగంటి శ్రీను, రాజు నాయక్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఓగ్గుకళా సామ్రాట్ డాక్టర్ చుక్కా సత్తయ్యకు ఘ నివాళి



ప్రజాపక్షం/జనగామ : కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత , ఓగ్గుకళా సామ్రాట్ డాక్టర్ చుక్కా సత్తయ్య 9వ వర్ధంతి జనగామ జిల్లా కేంద్రంలో సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జనగామలోని కళ్లెం రోడ్డులో గల ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. తెలంగాణ జానపద కళా వైభవాన్ని తన జీవిత ధ్యేయంగా చేసుకొని ఒగ్గుకథకు జాతీయ స్థాయిలో విశిష్ట గుర్తింపు తీసుకొచ్చిన చుక్క సత్తయ్య ఆడిటోరియాన్ని జనగామలో ఏర్పాటు చేయాలని, యాదగిరిగుట్ట ట్రస్ట్‌బోర్డు సభ్యులు డాక్టర్ లక్ష్మినారాయణ నాయక్ కోరారు. చుక్క సత్తయ్యను జనగామ కీర్తి కిరిటంగా వర్ణించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేశం, మున్సిపల్ కమీషనర్ రాజశేఖర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ పర్వతాలు, జనగామ ఓగ్గుభీర్ల సంఘః అధ్యేఉలు బండి వీరస్వామి, నాయకులు రోశయ్య, బాల్దే మల్లేశం, బల్లికాంభ, సుమలత, శ్రీశైలం, సెవెల్లి మధుసూదన్, అనితరాజ్, కర్రె శ్రీనివాస్ పాల్గొన్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చొరబడిన దొంగలు

ప్రజాపక్షం/రఘునాథపల్లి : తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చొరబడి నగదు,బంగారం,వెండి అభరణాలను దోచుకెళ్లిన ఘటన రఘునాథపల్లి మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. ఈ ఘటనపై పోలీసుల కథనం ప్రకారం. మండలంలోని మంగళిబండ తండాకు చెందిన నునావత్ అంజయ్య కొన్నాళ్లుగా కుటుంబంతో కలిసి రఘునాథపల్లి మండల కేంద్రం లోని అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాడు. ఈ నెల 7న ఇంటికి తాళం వేసి కుటుంబంతో కలిసి హైదరాబాద్లోని తన చెల్లెలి ఇంటికి వెళ్లారు ఇదే అదునుగా భావించిన దొంగలు ఇంటి తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించి బీరువాలోని 3 తులాల బంగారం ఆభరణాలు, 14 తులాల వెండి వస్తువులతో పాటు రూ.92 వేల నగదు అపహరించారు. హైదరాబాద్ నుండి ఆదివారం తిరిగి వచ్చిన అంజనేయులు కుటుంబం ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి ఉండటం, బీరువా తెరిచి ఉండి, ఇంట్లో ఉన్న సామానంతా చిందరవందరంగా పడి ఉండటంతో దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని, ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి బాధితుడు ఆంజనేయులు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఏది ఏమైనా గత కొంతకాలంగా మండల కేంద్రంలో వరస దొంగతనాలతో జనాలు భయాందోళనకు గురవుతున్నారు. మరోవైపు రాత్రి సమయంలో పోలీసులు పెట్రోలింగ్ సరిగ్గా చేయక పోవడం, నిఘా వ్యవస్థ పటిష్టంగా లేకపోవడం వల్లనే ఇలాంటి దొంగతనాలు జరుగుతున్నాయంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలో జరుగుతున్న దొంగతనాలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అట్టహాసంగా దీపావళి ఉత్సవాలు



ప్రజాపక్షం/జఫర్‌ఘడ్: ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షులు, వాసవి క్లబ్ వైస్ గవర్నర్ డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ గారి కార్యాలయం జి చిరంజీవులు అండ్ కంపెనీ ఆవరణలో లక్ష్మీ ప్రసాద్ అయ్య గారి ఆధ్వర్యంలో ఘనంగా దీపావళి సంబరాలు జరిగాయి. కార్యక్రమంలో పలువురు జనగామ జిల్లా నాయకులు హాజరై వారికి శుభాకాంక్షలు తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోకల లింగయ్య, గోపయ్య,పర శురాములు బెజగం భిక్షపతి, పడకంటి రవీందర్,శ్వర్విరాల ఉపేందర్, కూతాటి ఉప్పలయ్య, కృష్ణారెడ్డి బాబు తదితరులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అదే విధంగా అందరూ దీపావళి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాపక్షం/బచ్చన్నపేట: ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి సంబరాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని లబ్ధిదారులు గుండా నాగమణి, అంకెటి శకుంతల, రాగిరి సిద్దులు ఇళ్లను సందర్శించి కుటుంబ సభ్యులతో కలిసి పండుగ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదలకు ఆత్మగౌరవంతో కూడిన నివాసాన్ని కల్పిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్వాల నర్సింగరావు, ఎంపీడీవో లావణ్య, నాయకులు బాలకిషన్ గౌడ్, నరేష్, మహాత్మచారి, బాలమణి, పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం గోల్డెన్ జూబ్లి పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/జనగామ టౌన్: అంబేద్కర్ యువజన సంఘం గోల్డెన్ జూబ్లి ఉత్సవాల వాల్ పోస్టర్‌ను జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ సోమవారం ఆవిష్కరించారు. ఈ నెల 14న హైధరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న ఉత్సవాల సందర్భంగా అంబేద్కర్ ఆవయాల సాధనకు కృషి చేస్తున్న సంఘం ప్రతినిధులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి జితేందర్, హరిప్రసాద్, బాధ్యులు ఉపేందర్, శంకరయ్య, కర్ణాకర్, నరేష్, సందీప్, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

నూతన ట్రాక్టర్‌ను ప్రారంభించిన సురేష్ నాయక్

ప్రజాపక్షం/కొడకండ్ల: కొడకండ్ల మండల సీనియర్ నాయకుడు కీసర సునీల్ రెడ్డి కొనుగోలు చేసిన నూతన ట్రాక్టర్ డెలివరీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ హాజరై కడగుట్ట తండా సర్పంచ్ యాకోబ్ నాయక్, ఉప సర్పంచ్ సోమ్లి వీర్యా నాయక్, వార్డు సభ్యుడు ధరావత్ రవి నాయక్‌లతో కలిసి రిబ్బన్ కట్ చేసి నూతన ట్రాక్టర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ కీసర సునీల్ రెడ్డికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన ట్రాక్టర్తో వ్యవసాయం రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని, రైతులకు ఉపయోగపడేవిధంగా వ్యవసాయ కార్యకలాపాలు విస్తరించాలని, ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

కాంగ్రెస్ ఎస్‌టి సెల్ కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/తరిగొప్పుల: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వగల బోయిన యాదగిరి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నూతన కమిటీని ఆదివారం ఏకగీవ్రంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా బానోత్ బాషా, ఉపాధ్యక్షునిగా బానోత్ సోమ్లా, ప్రధాన కార్యదర్శిగా దేవేందర్, కార్యదర్శిగా గోవింద్, కోశాధికారిగా రవి, అధికార ప్రతినిధిగా బాలు, సోషల్ మీడియా ఇంచార్జిగా రాజేందర్, సలహాదారులుగా సుమన్, సభ్యునిగా మోహన్‌ను ఎన్నుకున్నారు.నూతన కమిటీకి కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపి, పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వివో బిల్డింగ్ వద్ద మరుగుదొడ్లు మంజూరు



ప్రజాపక్షం/వాజేడు: మండలంలోని మూడు వివో బిల్డింగ్‌ల వద్ద మరుగుదొడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో పనులు ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ బోధెబోయిన స్వరూప ముగ్గ పోసి నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృపాకర్, ఏపీవో సత్యేంద్ర, లక్షణ్, జీవన్ పాల్గొన్నారు.

ఎస్సై ఆశోక్‌కు టిఆర్‌పి నాయకుల సన్మానం



ప్రజాపక్షం/ వాజేడు: పేరూరు స్టేషన్లో ఎస్సై ఆశోక్‌ను తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు జిల్లా కార్యదర్శి బొల్లె రమేష్ ఆధ్వర్యంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడుతూ ఎస్సై ఆశోక్ గ్రామీణ ప్రాంత ప్రజలతో మమేకమై శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తూ, ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గార విక్రమ్, పానెం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దీపావళి వేడుకులు

ప్రజాపక్షం/ములుగు: జిల్లాలో ప్రతి గ్రామంలో దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం వచ్చే దీపావళి పండుగని ప్రజలు బాణసంచా కాలుస్తూ నోములు భక్తి శ్రద్ధలతో దేవుళ్ళను పూజిస్తూ జిల్లా వ్యాప్తంగా చిన్న, పెద్ద కలిసి స్వీట్లు, బాణసంచాతో పండుగను ఘనంగా జరుపుకున్నారు.

మహా తరంగిణి ఓం నారాయణ మానుకోట ఆధ్వర్యంలో అన్నదానం



ప్రజాపక్షం/మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో చిన్నజీయర్ స్వామి మహా తరంగిణి ఓం నారాయణ మానుకోట ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ దంపతులు కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వం, సేవాభావం, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.అన్నదానం మహోదానం అనే స్ఫూర్తితో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ చిదిరాల జ్ఞానేశ్వర్, ఏఎంసి మార్కెట్ వైస్ చైర్మన్ మదన్ లోయ గారు,ఓం నారాయణ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు బెల్లం చంటి, జిలుగుల భాస్కర్ యాదవ్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ జిల్లాను కరువు ప్రాంతం గా ప్రకటించాలి

ఏఐకెఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచర్ల బాలరాజు

ప్రజాపక్షం/ వరంగల్: రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న 79 మండలాల్లో 42 మండలాల ను కరువు మండలాలుగా ప్రకటించిందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితా శాస్త్రీయంగా లేదని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచర్ల బాలరాజు ఒక ప్రకటనలో ఆరోపించారు. వరంగల్ జిల్లాలోని సంగెం మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి పక్కన ఉన్న గీసుకొండను వదిలేశారని, అలాగే పర్వతగిరి మండలాన్ని ప్రకటించి వర్ధన్నపేట ను వదిలేసారని, దుగ్గొండిని ప్రకటించి నల్లబెల్లి మండలాన్ని వదిలేశారు. ఒక్క హనుమకొండ జిల్లా తప్ప మిగతా జిల్లాలో ఇదే పరిస్థితి ఉందన్నారన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, సాగు చేయని రైతులకు ఎకరానికి 15 వేల రూపాయలు, వ్యవసాయ కూలీలకు నెలకు 1000 రూపాయలతో పాటు గత బకాయిలను కూడా వెంటనే ఇవ్వాలని, కరెంటు కోతలను ఎత్తివేసి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసి ట్రూ ఆప్ రికవరీ అనుమతులు రద్దు చేయాలి విద్యుత్ చార్జీల పెంపు భారాన్ని వెంటనే పని కల్పించి రోజుకు రూ.700 ల చొప్పున కూలి ఇవ్వాలని, జిల్లాను యూనిట్ గా తీసుకొని గ్రామాలలో కరువు నివారణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విప్లవ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు



ప్రజాపక్షం/ నర్సంపేట : భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడి విజయాన్ని సాధించిన రష్యన్ అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో దోపిడీకి వ్యతిరేకంగా ప్రజా పోరాటాలను ఉధృతం చేసి, సమసమాజ స్థాపనకు కృషి చేయాలని ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ విప్లవ 109వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నర్సంపేట పట్టణంలో ఘనంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ అంగడి సెంటర్‌లోని అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ విగ్రహం వరకు కొనసాగింది. అనంతరం పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ 1917లో రష్యాలో విజయవంతమైన అక్టోబర్ మహా విప్లవం ప్రపంచవ్యాప్తంగా పీడిత ప్రజల విముక్తికి గొప్ప స్ఫూర్తినిచ్చింది న్నారు. నాటి పెట్టుబడిదారీ, భూస్వామ్య దోపిడీ శక్తులకు వ్యతిరేకంగా మార్క్సిజాన్ని సరైన రీతిలో అన్వయించి సోషలిస్టు విప్లవాన్ని సాధించారని, అది ప్రపంచవ్యాప్తంగా సమసమాజ స్థాపనకు మార్గదర్శకంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, వంగల రాగసుధ, జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, అనుమల రమేష్, నాగెల్లి భాస్కర్, పకిడే చందర్ రావు, గడ్డం స్వరూప, పుట్టపాక సునీత, గణిపాక బిందు, కల్లేపెల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా జైలులో ఘనంగా న్యాయ సేవా విజ్ఞాన దినోత్సవం



ప్రజాపక్షం/ నర్సంపేట: చట్టాల అవగాహనే ఖైదీల పునరావాసానికి తొలి మెట్టు అని నర్సంపేట కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ యాసఫ్ అన్నారు. నేరాల నుంచి విముక్తి పొంది, సమాజంలో మంచి పౌరులుగా జీవించాలనే ఉద్దేశంతో నర్సంపేట మహిళా ప్రత్యేక కారాగారంలో జైలు సూపరింటెండెంట్ స్రవంతి అధ్యక్షతన మండల న్యాయ సేవాధికార సంస్థ (ఎంఎల్‌ఎస్సి) ఆధ్వర్యంలో న్యాయ సేవా విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ యూసఫ్ జైలర్ స్రవంతితో కలిసి మహిళా ఖైదీల సమక్షంలో కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మహమ్మద్ యూసఫ్ ఖైదీలను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో ప్రతి పౌరుడికి చట్టాలపై అవగాహన ఉండటం అత్యంత కీలకమని, ఇది ఎవరినైనా రక్షించే కవచంలా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఆర్థిక లేమి కారణంగా న్యాయం పొందలేని పేదలకు, మహిళలకు చట్ట బద్ధమైన సమాన న్యాయం అందించడమే న్యాయ సేవాధికార సంస్థ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. మహిళా ఖైదీలకు రాజ్యాంగం, వివిధ చట్టాలు కల్పించిన ప్రత్యేక హక్కులు, కోర్టుల ద్వారా ఉచిత న్యాయ సహాయం (లీగల్ ఎయిడ్) పొందే పద్ధతుల గురించి న్యాయమూర్తి సమగ్రంగా వివరించారు. ఎవరికైనా న్యాయపరమైన సలహాలు కావాలంటే జిల్లా లేదా మండల న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించవచ్చని తెలిపారు. ఖైదీలు గతాన్ని విడనాడి, జైలు జీవితాన్ని ఒక ఆత్మపరిశీలన వేదికగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. విజిటింగ్ అడ్వకేట్లు పి. సునీత, దివ్య మాట్లాడుతూ.. ఖైదీలకు చట్టపరంగా అందుబాటులో ఉండే బెయిల్ సదుపాయాలు, ఉచిత న్యాయవాది నియామకం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది, ఇతర న్యాయ ప్రతినిధులు మహిళా ఖైదీలు పాల్గొన్నారు.

రీ సర్వేలో ప్రభుత్వ ఆక్రమణలను గుర్తించాలి



ప్రజాపక్షం/వాజేడు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీసర్వేలో భాగంగా మండలంలోని ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి కాపాడాలని ఆదివాసీ నవనిర్మాణ సేన నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వభూములను అక్రమంగా ఆక్రమించుకున్న గిరిజనేతరుల పేర్లని రెవెన్యూ రికార్డుల్లోని అనుభవదారు కాలమ్ నుంచి, ఆ స్థానంలో ప్రభుత్వం అని నమోదు చేయాలని కోరుతూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వం చేపడుతున్న భూ రీ సర్వే లోపభూయిష్టంగా సాగుతుందని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంత చట్టాలైన 1970,1/59,1/70 చట్టాల స్ఫూర్తికి విరుద్ధంగా సర్వే ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. గిరిజనేతరుల అక్రమ ఆక్రమణల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లో గిరిజనేతరులు సాగులో ఉన్నట్లుగా రెవెన్యూ రికార్డుల్లో పేర్లు నమోదు చేయడం వల్ల భవిష్యత్తులో భూమిపై హక్కులు ఉన్నట్లుగా వివాదాలు తలెత్తే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజనుల భూ హక్కుల పరిరక్షణకు చట్టాలు కల్పించిన రక్షణలకు అధికారులు కచ్చితంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నవనిర్మాన సేన ములుగు జిల్లా అధ్యక్షుడు ఎట్టి విద్యా సాగర్, రాష్ట్ర సామాజిక మాధ్యమాల ప్రతినిధి పాయం అజయ్, మండల కార్యదర్శి తల్లడి ప్రసాద్, నాయకులు తల్లడి నానిబాబు, ప్రకాశ్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన ధర్నా



ప్రజాపక్షం / నల్లబెల్లి : నల్లబెల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన మహనీయుల విగ్రహాలను తొలగించాలన్న ఆలోచనను తక్షణమే విరమించుకోవాలని దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గన్నారపు అఖిల్ మాదిగ మాట్లాడుతూ నల్లబెల్లి మండల బస్టాండ్ సమీపంలో కొన్ని సంవత్సరాలుగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, స్వామి వివేకానంద విగ్రహాలను తొలగించాలన్న నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మహనీయుల విగ్రహాలను తొలగించాలన్న ఆలోచనను వెంటనే వెనక్కి తీసుకోవాలని, దళిత సామాజిక వర్గానికి డిపో మేనేజర్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహనీయుల విగ్రహాలు సమాజానికి స్ఫూర్తినిచ్చే చిహ్నాలని, వాటి పట్ల గౌరవభావంతో వ్యవహరించాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. విగ్రహాల తొలగింపు విషయంలో అధికారులు పునరాలోచన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో , గ్రామ సర్పంచ్ నాగేళ్లి జ్యోతి ప్రకాష్ మాదిగ, గ్రామ కమిటీ ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు జన్ను ప్రవీణ్ మాదిగ, ఉపాధ్యక్షులు కనకం భరత్ మాదిగ, ప్రధాన కార్యదర్శి దండు ప్రవీణ్ మాదిగ, కార్యదర్శి పొడేటి సునీల్ మాదిగ, సీనియర్ నాయకులు పరిగి రత్నం మాదిగ, పరికి కోర్నెల్ మాదిగ, జన్ను జయరావు మాదిగ, బట్టు సాంబయ్య, పొడేటి సాగర్ మాదిగ, మనుగొండ సూర్యపవన్ మాదిగ, నాగేళ్లి అనిల్ మాదిగ, కనకం నవీన్ మాదిగ, నాగేళ్లి ప్రకాష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు .

ఆసక్తిగా మారిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్..!

ఊరు వాడల్లో మొదలైన చర్చ ఎవరికి దక్కేనో..?

ప్రజాపక్షం/ చెన్నారావుపేట: మండలంలో ఊరువాడల్లో నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ పై ఆసక్తిగా చర్చ మొదలైందని పలువురు తమ తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో ఏ నాయకుని రాని అభివృద్ధి ప్రదాతగా పేరు పొందిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం తీరని లోటు అనే విషయం అందరికి తెలిసిందే. మండలంలో ముప్పై గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు ముప్పై వేల పై ఓటర్లు ఉన్నాయి. 2023 డిసెంబర్ లో జరిగిన శాసనసభా ఎన్నికల్లో స్వల్పంగా నాలుగు వేల ఎనిమిది వందనాల తొబై కాంగ్రెస్ కు స్వల్ప మెజార్టీ ప్రజలు ఇచ్చారు. ప్రధానంగా టికెట్ విషయంలో జరుగుతున్న ప్రచారాలకు తెరపడాలంటే పార్టీ అధిష్టానం ప్రకటన కోసం కొంతమంది పెద్ది.పార్టీ అభిమానులు ఎదురుచూపులు చూస్తున్నారు. శాసనసభ ఎన్నికల సమయం దగ్గర పడడంతో గ్రామాల్లో ఉన్న ముఖ్య నాయకులు టికెట్ తమకు అనుకున్న వారికి వస్తుందా.. లేదా అని ఉత్కంఠ గా మారిందని రాజకీయ వర్గాలలో చర్చనీయాంశముగా మారిందని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.

ప్రభాకర్ రావును పరామర్శించిన టిపిసిసి సభ్యుడు రంజిత్ రెడ్డి



ప్రజాపక్షం/నెక్కొండ: ఇటీవల మోకాలి శస్త్రచికిత్స చేయించుకున్న నెక్కొండ రామాలయం కమిటీ డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావును నర్సంపేట నియోజకవర్గ టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, మండల అధ్యక్షుడు లావుద్యా తిరుమల్, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కుసుమ చెన్నకేశవులు, ఇదునూరి సాయికృష్ణ, రాచకొండ రఘు, రావుల మహిపాల్ రెడ్డి, సింగం ప్రశాంత్, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, రావుల తిరుపతి రెడ్డి, షేక్ షబ్బీర్, మహ్మద్ అస్వర్, సింగం అరుణ్, వజ్రాల వెంకట్ రెడ్డి, బత్తుల సుబ్బారెడ్డి, మెట్టు నర్సింహారెడ్డి, బూర్గు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



సారే జహాసే అచ్చ గీతం యువతకు స్ఫూర్తి దాయకం

ప్రజాపక్షం/ సిద్దిపేట: సారె జహంసే అచ్చ హిందూస్తాన్ హమారా గీతం నేటి యువతకు స్ఫూర్తిదాయకం అని సిద్దిపేట వక్తలు సాజీద్ పాషా అన్నారు. నవంబర్ 9 సోమవారం గీత రచయిత అల్లమా ఇక్బాల్ 149 వా జయంతిని పురస్కరించుకొని సిద్దిపేట పట్టణం లోని ఇక్బాల్ మినార్ వద్ద ఆయనకు ఘన నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని ఇందిర గాంధీ ఆకాశం నుండి భారత దేశం ఎలా కనిపిస్తుందని అడిగిన ప్రశ్నకు రాకేష్ శర్మ చంద్రుడి వద్ద నుండి సారె జహంసే అచ్చ హిందూస్తాన్ హమారా అన్ని విషయాన్ని ఊటన్కించారు. అల్లమా ఇక్బాల్ కాలం నుండి జాలువారిని ఈ గీతం నేటి యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు. కార్యక్రమంలో ఇంతియాజ్ ఆరిఫ్, అశ్వక్, సాదిక్, మన్సూర్, గౌస్,శంషాద్ అలీ, తదితరులు పాల్గొన్నారు

12న జాబ్ మేళా

225 ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు

జిల్లా ఉపాధి అధికారి రవికిరణ్ రెడ్డి

ప్రజాపక్షం/సంగారెడ్డి: జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 12వ తేది న గురువారం జాబ్ మేళా నిర్వహించినున్నట్లు జిల్లా ఉపాధి అధికారి రవికిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. 12న ఉదయం 11 గంటలకు సంగారెడ్డి బైపాస్ రోడ్డులో గల జిల్లా సమాఖ్య కార్యాలయంలో జాబ్ మేళా ప్రారంభమవుతుందని తెలిపారు. సా యి అదిత్య ఎంటర్ ప్రైజెస్ సంస్థలో 200 ఖా ళీలు ఉన్నాయని, ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్, ఐటి ఐ డిప్లొమా టెక్నికల్ డిగ్రీ విద్యార్థులు వయస్సు 18 నుంచి 35 సంవత్సరాలు, గల పురుషులు, మహిళలు, అర్హులని తెలిపారు. నెలకు రూ. 17,288 వేతనంతో పాటు అదనంగా భోజనం వసతి ప్రయాణ సౌకర్యాలు ఉంటాయని తెలిపారు. శ్రీరామ్ జనరల్ సంస్థలో 25 ఖాళీలు ఉన్నాయని డిగ్రీ అర్హత కలిగిన పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని 18 నుంచి 35సంవత్సరాలు వయస్సులు అర్హులని పేర్కొన్నారు. ప్రెషర్ కు నెలకు రూ. 15 వేలు వేతనం ఉంటుంది. జిల్లాలోని అర్హత కలిగిన నిరుద్యోగ యువతి యువకులు, తమ విద్యార్హతకు సంబంధించిన ధ్రువపత్రాలను ఈ జాబ్ మేళాకు హాజరై ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి రవికిరణ్‌రెడ్డి సూచించారు. మరిన్ని వివరాలకు నేరుగా జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంలో 08455271010 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

గ్రంథాలయ అభివృద్ధికి సహకరిస్తాం

సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: సిద్దిపేట జిల్లా లోని గ్రంథాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,అలాగే నర్సాపూర్ లోని పురాతన గ్రంథాలయానికి సహకరిస్తానని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం తెలిపారు. సోమవారం సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని నర్సాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల భోజన సదుపాయాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.
గ్రామంలోని పురాతన గ్రంథాలయం గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.

ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు



ప్రజావాణిలో 32 దరఖాస్తుల స్వీకరణ

జిల్లా అదనపు కలెక్టర్ సంగీత పాండు

ప్రజాపక్షం/సంగారెడ్డి: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే అర్జీలను అధికారులు, క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ పాండు ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంగీత , పాండు ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులు ,దరఖాస్తు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి ద్వారా సమర్పించే ప్రతి దరఖాస్తు కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం జరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 32 దరఖాస్తులు అందాయి. వీటిలో సంగారెడ్డి డివిజన్ 9, నారాయణఖేడ్1, జహీరాబాద్ 1, సంగారెడ్డి కలెక్టరేట్‌లో 21, దరఖాస్తులు స్వీకరించారు. అందోల్ డివిజన్ నుంచి ఏలాంటి వినతులు అందలేదు. కార్యక్రమంలో జెడ్పి సిఇఒ జానకిరెడ్డి, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు అఖిల్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదికారి డాక్టర్ లలితాదేవి,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వసంతకుమారి వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



వైభవంగా దీపావళి సంబరాలు

ప్రజాపక్షం/ సంగారెడ్డి : మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తన్నీరు హారీష్‌రావు ను సంగారెడ్డి శాసన సభ్యులు చింత ప్రభాకర్ మాజీ డిసి ఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, జైపాల్‌రెడ్డి మల్లేశం మర్యాదపూర్వకంగా కలిశారు. దీపావళి పండుగను పురస్కరించుకుని ఆయనకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హారీష్‌రావు , దీపావళి శుభకాంక్షలు తెలుపుతూ ప్రజలందరి జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలని సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో అభివృద్ధి శ్రేయస్సు కలగాలని ఆకాంక్షించారు.

ప్రజాపక్షం/సంగారెడ్డి: సంగారెడ్డి పట్టణంలోని రామనగర్ లోని తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాష్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి దీపాలు వెలిగించి సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు ,తెలుగు రాష్ట్రాల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాపక్షం/పటాన్‌చెరు: చిట్కుల్ పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలనా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేయడం అభినందనీయమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం దీపావళి సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని తన స్వగ్రామం చిట్కుల్ 4వ వార్డులో గౌండ్ల నాగమణికి మంజూరైనా ఇందిరమ్మ ఇంట్లో నిర్వహించిన మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై వారితో కలిసి కొత్త ఇంటిలో దీపాలు వెలిగించి టపాసులు కాల్చి పండుగను ఘనంగా జరుపుకున్నారు.

ప్రజాపక్షం/ సంగారెడ్డి : దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి నియోజకవర్గ శాసన సభ్యులు చింత ప్రబాకర్, హైదరాబాద్‌లోని చారిత్రక శ్రీ భాగ్యలక్ష్మి అమ్మ వారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసదాలు స్వీకరించారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సరిపంపలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ ప్రజల్లో సంతోషం, ఐక్యత ,సోదరభావాన్ని మరింత పెంపొందించాలని పేర్కొన్నారు. సంగారెడ్డి, నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జైపాల్‌రెడ్డి, మల్లేశం, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/ పటాన్‌చెరు : ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని చిన్న కంజర్ల , గ్రామంలో మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమం పండుగ శోభను సంతరించుకుంది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వివేక వెంకటస్వామి పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జీ కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లిన మంత్రి వివేక వెంకట స్వామి ,కాట శ్రీనివాస్‌గౌడ్ వారితో ఆత్మీయంగా ముచ్చటించారు. లబ్ధిదారులతో కలిసి భోజనం చేస్తూ వారి కుటుంబ సభ్యులతో పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం టపాసులు కాల్చి చిన్నారులు కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి సంబరాల్లో ఉత్సాహం గాపాల్గొన్నారు. ఇదే సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నాయకులు ,కార్యకర్తలు, సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ప్రత్యేకంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి పెద్ద పీట వేస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాల చేరేలా కృషి చేస్తోందని నాయకులు పేర్కొన్నారు.

ప్రజాపక్షం/రేగోడు: మండల కేంద్రంలోని ఆయా గ్రామాల్లో దీపావళి సంబరాలు రేగోడు మండలంలో ఆదివారం ఘనంగా జరిగాయి గృహాలను వ్యాపార సంస్థలను విద్యుత్ దీపాలతో అలంకరించి లక్ష్మి పూజలు నిర్వహించారు. పిల్లలు తపాకాయలతో సంతోషంతో ఘనంగా నిర్వహించుకున్నారు

ప్రజాపక్షం/రేగోడు: రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు ఇందిరమ్మ ఇండ్లలో ఆదివారం దీపావళి సంబరాలు నిర్వహించారు రేగోడు మండలంలోని జిగిర్యాల గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లలో గ్రామ సర్పంచ్ వీరమ్మ ఉప సర్పంచ్ రమేష్ ఆధ్వర్యంలో సంబరాలు చేశారు ఇందిరమ్మ ఇండ్ల వద్ద స్వీట్లు పంచి టపాసులు కాల్చారు ఈ కార్యక్రమంలో నాయకులు రాములు బసవరాజ్ తదితరులు ఉన్నారు

ప్రజాపక్షం/అల్లాదుర్గం చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగను మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం నుంచే ఇళ్లను శుభ్రం చేసి రంగురంగుల ముగ్గులు వేసి, ఇంటి ముందు దీపాలను వెలిగించారు. సాయంత్రం వేళ లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ప్రార్థించారు.చిన్నారులు, యువత టపాసులు కాలుస్తూ, బాణసంచా వెలుగుల మధ్య సంబరాలు చేసుకున్నారు. గ్రామాలు దీపాల కాంతులతో కళకళలాడాయి. బంధుమిత్రులకు మిఠాయిలు పంచుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దీపాల వెలుగులతో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియడంతో పండుగ వాతావరణం నెలకొంది.

ప్రజాపక్షం/కొండపాక : కొండపాక శివారులోని నిశాంత్ ఆనంద బాలసదన్ అనాథ ఆశ్రమాన్ని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ ఆదివారం సందర్శించారు. దీపావళి సందర్భంగా చిన్నారులందరికీ సీపీ రష్మీ పెరుమాళ్ దీపావళి శుభాకాంక్షలు తెలిపి పిల్లలందరికీ మిఠాయిలు, నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేసి, వారి మధ్య దీపావళి వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. వేడుకల అనంతరం ఆశ్రమంలోని చిన్నారుల సమస్యలను, వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని, పోలీస్ శాఖ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా సీపీ చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలసదన్ నిర్వాహకులు, ఇన్స్ పెక్టర్ లతీఫ్, తోగుట సీఐ శ్రీను, కుకునూరుపల్లి ఎస్ఐ బాలకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.















పురాతన రామాలయానికి బోరుబావి వేయించిన మాజీ జెడ్‌పిటిసి



ప్రజాపక్షం/శివ్వంపేట: మండల కేంద్రమైన శివ్వంపేటలోని పురాతనమైన శ్రీరామాలయంలో అయ్యప్పమాలదారణ వేసిన స్వాములకు మంచినీటి సౌకర్యం నిమిత్తం తాజా మాజీ జడ్పీటీసీ పబ్బమ హేశ్‌గుప్తా తన సొంత ఖర్చులతో బోరుబావిని తవ్వించారు. అయ్యప్పమాలదారులు, భక్తులు అడిగిన వెంటనే బోరువేయించినందుకు మాజీ జడ్పీటీసీ మహేశ్‌గుప్తాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేశ్, మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్‌గౌడ్, వార్డు సభ్యులు మియ్యాడి ముత్యాలు, గ్రామకమిటి అధ్యక్షులు లక్ష్మి నర్సయ్య , బాసంపల్లి పోచాగౌడ్, దొడ్ల అశోక్, వంజరి గౌరి శంకర్ తదితరులు ఉన్నారు.

కొండాపురంలో ఉపాధి పనులు ముమ్మరం

ప్రజాపక్షం/రేగోడు: గ్రామాల్లో ఉపాధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని జగన్మోహన్ సింగ్ అన్నారు సోమవారం రేగోడు మండలంలోని కొండాపూర్ గ్రామంలో వి బి జి రాంజీ పథకంలో జరుగుతున్న కాలువ పనులను పరిశీలించారు. ఉపాధి కూలీలతో మాట్లాడుతూ గ్రామంలోని ఉపాధి కల్పించేందుకే వికిజి రాంజీ పథకం ద్వారా కూలీ పనులు జరుగుతున్నాయని తెలిపారు చేసిన పనికి డబ్బులు వస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ దశరథ్ నాయక్ తదితరులు ఉన్నారు

ఎస్సీడిపార్ట్‌మెంట్ జిల్లా జనరల్ సెక్రటరీగా అర్క అశోక్



ప్రజాపక్షం/పాపన్నపేట: పాపన్నపేట మండల పరిధిలోని గాంధారిపల్లి గ్రామానికి చెందిన అర్క అశోక్‌ను మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ జనరల్ సెక్రటరీగాటీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ కబంపల్లిసత్యనారాయణ ఆదేశాల మేరకు, మెదక్ జిల్లా కాంగ్రెస్ డీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ తాడేపు మహేందర్ అధ్యక్షతన, మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా ఆదివారం మెదక్‌లో అర్క అశోక్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అర్క అశోక్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా కాంగ్రెస్ కమిటీలో కీలక బాధ్యతలు అప్పగించిన టీపీసీసీ నాయకత్వానికి, జిల్లా కాంగ్రెస్ నాయకులకు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు , డీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ తాడేపు మహేందర్, మండల పార్టీ అధ్యక్షులు నరేందర్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తూ, మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఎస్సీ డిపార్ట్‌మెంట్ అభివృద్ధికి, ఎస్సీ వర్గాల హక్కులు మరియు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

మెగా రైతు మేళాకు మనోహరాబాద్ రైతులు



ప్రజాపక్షం/మనోహరాబాద్: కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేటలో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా రైతు మేళాకు మనోహరాబాద్ మండలంలోని పలు గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో సోమవారం బయలుదేరి వెళ్లారు. వ్యవసాయ రంగంలో చోటుచేసుకుంటున్న నూతన మార్పులు, ఆధునిక సాగు విధానాలు, అధునాతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం గురించి తెలుసుకునేందుకు రైతులు ఈ మేళాలో పాల్గొన్నారు.రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, వ్యవసాయ రంగం లో అమలవుతున్న నూతన విధానాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రైతుల ప్రయాణ సౌకర్యం కోసం వ్యవసాయ శాఖ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో రైతులు ఈ కార్యక్రమానికి తరలివెళ్లారు. ఈ మేళా ద్వారా వ్యవసాయానికి సంబంధించిన కొత్త విషయాలను తెలుసుకుని సాగులో మెరుగైన పద్ధతులను అనుసరించేందుకు అవకాశం కలగనుంది. ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ జావిద్ పాషా, నాయకులు శ్రీనివాస్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల కంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి

అవసరమైన వారికి కళ్లద్దాల పంపిణీ



ప్రజాపక్షం/మనోహరాబాద్: విద్యార్థుల్లో కంటి చూపు సమస్యలను గుర్తించి,వారికి తగిన వైద్య సహాయం అందించేందుకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మనోహరాబాద్ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సోమవారం కళ్లద్దాలు పంపిణీ చేశారు. జిల్లా వైద్యాధికారి గణేశ్వర్ ఆదేశాల మేరకు విద్యా ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా గతంలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో కంటి చూపు సమస్యలు ఉన్నట్లు గుర్తించిన విద్యార్థులకు తాజాగా కళ్లద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మనోహరాబాద్, రంగాయపల్లి, రామాయపల్లి గ్రామాల ఉన్నత పాఠశాలల్లో అర్హులైన విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ చేసినట్లు కంటి వైద్య నిపుణులు వీర్ కుమార్ వెల్లడించారు. విద్యార్థులు చిన్న వయసులోనే కంటి సమస్యలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో అవసరమని ఈ సందర్భంగా తెలిపారు.

హకీంపేట మెగా రైతు మేళాకు తరలివెళ్లిన రైతులు



ప్రజాపక్షం/అల్లాదుర్గం: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హకీమ్పేటలో తలపెట్టిన మెగా రైతు మేళాకు మండలంలోని రాంపూర్, సీతానగర్, కాయితంపల్లి, రెడ్డిపల్లి వెంకటరావుపేట్, బహిరెంతిబ్బ, సిల్వర్ మందాపూర్, ముప్పారం గడి పెద్దాపూర్, ఆయా గ్రామాల పలువురు రైతులు సోమవారం రైతు మేలా బహిరంగ సభకు తరలివెళ్లారు. వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక సాగు పద్ధతులు, అధిక దిగుబడులు సాధించే విధానాలపై అవగాహన పొందేందుకు రైతులు ఆసక్తి చూపారు.రైతు మేళాలో ఏర్పాటు చేసిన వివిధ వ్యవసాయ స్టాళ్లను సందర్శించి, నూతన వంగడాలు, వ్యవసాయ యంత్రాలు, ఎరువుల వినియోగం, పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరాలు తెలుసుకున్నారు. వ్యవసాయ నిపుణులు అందించిన సూచనలు, సలహాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు.ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేందుకు ఈ రైతు మేళా ఎంతగానో దోహదపడుతుందని రైతులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శేషారెడ్డి, వ్యవసాయ శాఖ ఏఈఓ నవీన్, సర్పంచులు రైతులు ఉన్నారు.

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మంత్రి వివేక్ వెంకటస్వామి



ప్రజాపక్షం/నర్సాపూర్: పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి, మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. సోమవారం నర్సాపూర్ మండలంలోని తుల్జాపూర్ గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్‌తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుడిసెల్లో నివసిస్తున్న అత్యంత నిరుపేదలైన 630 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను, 412 మంది లబ్ధిదారులకు రూ.4,12,47,792 విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ, పేద, నిరుపేద కుటుంబాల సంక్షేమం కోసం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. జీరో విద్యుత్, సన్న బియ్యం, నూతన పెన్షన్లు, 20 లక్షల మంది విద్యార్థులకు సీఎం బ్రేక్‌ఫాస్ట్, మహాలక్ష్మి, ఏటీసీ సెంటర్ల ఏర్పాటు ద్వారా ఉద్యోగ కల్పన వంటి పథకాలు అందిస్తున్నామన్నారు. ఆడపిల్లల వివాహ సమయంలో ఆర్థిక భరోసా కల్పించేందుకే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెళ్లికి కళ్యాణ లక్ష్మి వరమన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. అనంతరం నర్సాపూర్ మున్సిపల్ వార్డు 3లో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో మంత్రి పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీ రాజు యాదవ్, ఆర్డీవో రామకృష్ణ, హౌసింగ్ పీడీ మాణిక్యం, తహసీల్దార్ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



ప్రజాపక్షం/శివ్వంపేట: శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన ఒగ్గు ఆంజనేయులుకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 37500 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును బాధిత కుటుంబానికి గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బోళ్ల సదానందం, చిట్టబోయిన మహేందర్ యాదవ్, మాజీ సర్పంచ్ పెంజర్ల శ్రీనివాస్‌యాదవ్ సమక్షంలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామకమిటి అధ్యక్షులు యు. వెంకటేశ్‌గౌడ్, యు.సత్యనారాయణ, గడ్డం ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి



ప్రజాపక్షం/నిజాంపేట్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సూచించారు. నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో పిఎసిఎస్, ఎఫ్‌పిఓ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెండు వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత దొడ్డ రకం ధాన్యం రేటు 2461 రూపాయలు గా సన్న ధాన్యానికి అదనంగా 500 రూపాయలు బోనస్ ప్రకటించడం జరిగిందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తక్కువ దరలకు దళారులకు విక్రయించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పిఓ చైర్మన్ లక్ష్మ గౌడ్, ఉపసర్పంచ్ దేవరాజ్, మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్దిరాములు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, లింగం గౌడ్, వెంకట్, నార్సగౌడ్ ఎల్లయ్య, నర్సింలు, నరేష్, బాబు, అనుషవ్వ, ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

కర్నె ప్రభాకర్ మృతి తీరని లోటు

మాజీ ఉపసభాపతి పద్మాదేవేందర్ రెడ్డి



ప్రజాపక్షం/మెదక్: శ్రీ సరస్వతి కాన్వెంట్ హైస్కూల్ కరస్పాండెంట్ కర్నె ప్రభాకర్ అనారోగ్యంతో మృతి చెందడం పట్ల మాజీ ఉపసభాపతి పద్మాదేవేందర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. సోమవారం ప్రభాకర్ నివాసానికి చేరుకొని ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభాకర్ సతీమణి సుమిత్ర దేవిని, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అప్పుడిని కోల్పోయిన కుటుంబ సభ్యుల బాధను చూసి విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ప్రగధ సానుభూతి తెలియజేస్తూ, ధైర్యంగా ఉండాలని, ఎలాంటి పరిస్థితుల్లోనూ మనోధైర్యాన్ని కోల్పోవద్దని భరోసా కల్పించారు. ప్రభాకర్ మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ప్రభాకర్ అంత్యక్రియల్లో పాల్గొని తుది వీడ్కోలు పలికారు. మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బట్టి జగపతి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, కౌన్సిలర్లు జుబేర్ అహ్మద్, బట్టి ఉదయ్, దీపక్ కుమార్, నాయకులు మాయ మల్లేశం, ఇంతియాజ్, సాయి, గోపాలకృష్ణ, బ్రహ్మం, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/కొండపాక: సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కొండపాక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు నాయకులు కేక్ కట్ చేసి సంబ రాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కనక రాములు, సురేం దర్ రావు, అనంతుల నరేందర్, పరుశరా ములు, సర్పంచులు మానస సురేందర్, గంగా ధర్, వెంకటేష్ గౌడ్, లింగారావు తదితరులు పాల్గొన్నారు.

తామర పూల కోసం వెళ్ళి చెరువులో పడి వ్యక్తి మృతి

ప్రజాపక్షం/సిద్దిపేట: తామరపూల కొరకు వెళ్లి వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా కేంద్రంలో చోటోచేసుకుంది. ప్రమాదవశాత్తు చెరువు లోపల ఉన్న చెట్ల కొమ్మలు దుర్గ ప్రసాద్ కు చుట్టుకోవడం తో ఊపిరి రాడక మునిగి ఒడ్డు కు రాలేక పోయాడు. ఎంత వెతికిన ఆచూకీ లభించకపోవడంతో తన కుటుంబ సభ్యులు శనివారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో సీఐ మహేందర్ రెడ్డి మిస్సింగ్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఆది వారం ఉదయం కోమటి చెరువులో దుర్గ ప్రసాద్ మృతదేహం నీటిపై తేలుతూ కనబ డింది. విషయం తెలుసుకున్న వన్ టౌన్ పోలీ సులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని గజ ఈత గల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి విచా రణ కొనసాగిస్తున్నారు.

ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

ప్రజాపక్షం/ రేగోడు: ప్రభుత్వ ఆసుపత్రి అప రిశుభ్రంగా మారిందని వైద్య సిబ్బంది లేరని సోమవారం రేగోడు మండల పరిషత్ కార్యాల యంలో జరిగిన ప్రజావాణిలో టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో సునికె రమేష్ ఫిర్యాదు చేశారు. సింధోల్ గ్రామంలో అక్రమ లేఅవుట్లు నిర్మానిస్తున్నా రని గ్రామానికి చెందిన శివ స్వామి ఫిర్యాదు చేశారు పోచారం గ్రామానికి రేషన్ డీలర్ నియమించాలని సర్పంచ్ పనిత గ్రామస్తులతో కలిసి రియాజ్ చేశారు. రేగోడు మోడల్ హాస్టల్ విద్యార్థికి జరిగిన గాయాలపై విచారణ జరిపీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలనిం రేగోడు నోబెల్ యూత్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు

దుద్దెడలో వైభవంగా పోచమ్మలకు బోనాలు



ప్రజాపక్షం/కొండపాక: దీపావళి పర్వది నాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో వెలసిన గ్రామ దేవతలు ముత్యాల పోచమ్మ, దూసకుంట నల్ల పోచమ్మ లకు భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా బోనాలు సమర్పించారు. దశాబ్దాలుగా వస్తున్న సాంప్ర దాయాన్ని కొనసాగిస్తూ పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో ఈ వేడుకలను అత్యంత వైభ వంగా నిర్వహించారు

వడ్డీ రహిత సమాజ నిర్మాణమే తమ లక్ష్యం

కిద్మత్ కోపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ అబ్దుల్ ఖాదర్

ప్రజాపక్షం/సిద్దిపేట: వడ్డీ రహిత సమాజం నిర్మాణమే తమ లక్ష్యం అని సిద్దిపేట ఖిద్మత్ మ్యూచువల్ ఎయిడెడ్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ప్రెసిడెంట్ అబ్దుల్ ఖాదర్ అన్నారు. సోమవారం సిద్దిపేట ఖిద్మత్ సొసైటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ఖిద్మత్ సొసైటీ స్థాపించి 10 సంవత్సరాలు పూర్తయిందన్నారు. జీరో నుండి కోట్ల రూపాయలకు సొసైటీ చేరుకుంద న్నారు.ఈ సందర్భంగా నవంబర్ 9 నుండి 23 వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక లో ఇప్పటికే 50 బ్రాంచులు నడుస్తున్నాయన్నారు.సిద్దిపేట బ్రాంచ్‌లో 4800 అకౌంట్స్ ఆపరేట్ అవుతున్నాయని ప్రతి సంవత్సరం 16 కోట్ల వడ్డీ రహిత లోన్స్ అందిస్తున్నమని సొసైటీ మొత్తం టోర్నవర్ 50 కోట్లు ఉందన్నారు. చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి ఖిద్మత్ సొసైటీ ఒక కల్ప తరువుగా ఉందన్నారు. ఏంతో



మంది ఇందులో డబ్బులు డిపాజిట్ చేసుకోవడం, లోన్స్ తీసుకుంటున్నారన్నారు.
ప్రస్తుతం గోల్డ్ లోన్ కూడా వడ్డీ రహితంగా అందిస్తున్నా మని తెలిపారు.త్వరలో యూపీ, బీహార్, లలో మరో 99 బ్రాంచులు నూతన బ్రాంచులు ఓపెన్ చేయబోతున్నామా న్నారు. సమావేశం లో ఖిద్మత్ సొసైటీ సభ్యులు అబ్దుల్ ఖుద్దూస్, అబ్దుల్ వహీద్, ఇర్షాద్, అహ్మద్ ఖాన్ హాజీ, హాజీ సిద్దిక్ పాల్గొన్నారు

ఆర్‌టిసి కార్మికుల పట్ల

సిద్దిపేట డిఎం తీరుపై కార్మిక నాయకుల ఆగ్రహం

సిద్దిపేట/ ప్రజాపక్షం: ఆర్‌టిసి కార్మికుల పట్ల సిద్దిపేట డిపో మేనేజర్ (డిఎం) వ్యవహరిస్తున్న తీరుపై సిద్దిపేట, దుబ్బాక ఆర్‌టిసి కార్మిక సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో టీఎంయూ రీజినల్ కార్యదర్శి రవీందర్ గౌడ్, రీజి నల్ అధ్యక్షుడు మల్లేశం మాట్లాడుతూ డిఎం వ్యవహారశైలి కార్మికులను, కార్మిక నాయకులను అవమానించేలా ఉందని ఆరోపించారు. దుబ్బాక ఆర్‌టిసి కార్మికుల సమస్య లను డిఎం దృష్టికి తీసుకెళ్లేందుకు వెళ్లిన తమకు కనీస మర్యాద కూడా ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కూర్చోవడానికి కుర్చీలు లేవా అని ప్రశ్నించగా, కార్మికు లను కూర్చోబెట్టే ఆర్డర్లు ఇంకా రాలేదంటూ డిఎం వెటకా రంగా సమాధానం ఇచ్చారని ఆరోపించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు, వాటిని వినేం దుకు వచ్చిన నాయకులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. రెండు రోజుల క్రితం సిద్దిపేట ఆర్టీసీ



డిపోకు వెళ్లిన సమయంలోనూ కార్మిక నాయకులను కింద కూర్చోబెట్టి మాట్లాడారని తెలిపారు. ఈ ఘటనపై సంగా రెడ్డి రీజినల్ మేనేజర్ సమగ్ర విచారణ చేపట్టకుండానే డీఎం తప్పు చేయలేదంటూ హెడ్ ఆఫీస్‌కు నివేదిక పంపడం బాధాకరమని విమర్శించారు. ఆర్టీసీ కార్మికుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఈయూ డిపో కార్యదర్శి డి.వైరెడ్డి, ఈయూ ప్రాంతీయ సహాయ కార్యదర్శి లాల్, టీఎంయూ నాయకుడు బాలూ, ఎన్ఎంయూ డిపో కార్యదర్శి యెల్లయ్య, నాయకులు రంగయ్య, కంకయ్య, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యల సత్వర పరిష్కారానికి కృషి

జిల్లా కలెక్టర్ హైమావతి

ప్రజాపక్షం/సిద్దిపేట : ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి తీసుకున్న చర్యల వివరాలను రికార్డు చేయాలని జిల్లా కలెక్టర్ కే హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా వాణి కార్యక్రమం సందర్భంగా ఐడిఓసి సమావేశ మంది రంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై 81 దరఖాస్తులను స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదే శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రజలు వివిధ శాఖలకు సంబంధించిన వివిధ సమస్యల పరిష్కారానికి వస్తారని ఆయా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించ డమే కాకుండా ప్రతి దరఖాస్తులు కూడా ఖచ్చితంగా నమోదు చేసి భద్రపరచాలని అన్నారు. అదేవిధంగా వివిధ



శాఖలకు సంబంధించి మండల స్థాయి మరియు డివిజన్ స్థాయిలలో నిర్వహించే ప్రజావాణిలో స్వీకరించిన దరఖా స్తులను కూడా హాయ్ శాఖల జిల్లా అధికారులు త్వరగా పరిష్కారం అయ్యేలా ప్రత్యేక దృష్టి పెట్టి పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, జిల్లా రెవెన్యూ అధికారి నాగరా జమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, జిల్లా అధికారులు, కలెక్ రేట్ ఏవో, సూపరింటిండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలతో విద్యార్థుల అద్భుత ఆవిష్కరణ

పజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట : సృజనాత్మక ఆలోచనతో ధూల్మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మరో సారి తమ సత్తా చాటారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వ హించిన 32వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా స్థాయి పోటీల్లో 127 ప్రాజెక్టులను అధిగమించి, ధూల్మిట్ట పాఠ శాల ''ఎకో బ్రిక్స్'' ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపి కైంది. ధూల్మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థులు కె.వేణుగోపాల్, లంబ కృష్ణ మనోహర్ రూపొందించిన ''వెల్త ఫ్రెమ్ వేస్ట్ ఎకోబ్రిక్స్'' ప్రాజెక్ట్ న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకుంది. ధూల్మిట్ట పాఠశాల ఉపాధ్యాయులు ఈ ప్రాజెక్ట్ గైడ్ టీచర్ వంగ శ్రీనివాస్ రెడ్డి మార్గదర్శకత్వంలోప్లాస్టిక్ వ్యర్థాల పునర్వినియోగం, పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును రూపొందించారు. జిల్లా స్థాయి పోటీల్లో 127 ప్రాజెక్టులను అధిగమించి, ధూల్మిట్ట పాఠశాల విద్యార్థులు రూపొందిం



చిన ప్రాజెక్టు జిల్లాలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రాజెక్టు గైడ్ టీచర్ వంగ శ్రీనివాస్ రెడ్డిని, ప్రదర్శించిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ రమేష్ అభి నందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోకూడా ఉత్తమ ప్రభ కన బరిచి ధూళిమిట్ట పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రి, కూతురు మృతి, తల్లి కొడుకుకు తీవ్ర గాయాలు.

ప్రజాపక్షం/హుస్నాబాద్ : హుస్నాబాద్ ప్రధాన రహదారిపై హుస్నాబాద్ మండల పందిల్ల శివారులో జరిగిన రోడ్డు ప్రమా దంలో తండ్రీ కూతురు మృతి చెందగా తల్లి కుమారుడు త్రీవ గాయాలతో బైట పడ్డారు. ఈ సంఘటన పట్ల మంత్రి పొన్నం తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కొండపూర్ గ్రామానికి చెందిన పైడిపెల్లి శ్రీకాంత్ (33) ఆయన కూతురు మహాన్వి(9) రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధకరమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.పండగ వేళ కుటుంబ సభ్యులతో సంతో షంగా గడపవలసి సమయంలో ఈ లాంటి ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోవడం చాల బాధకరమని మంత్రి సంతాపం వ్యక్త చేశారు. సంఘట స్థలానికి ఏ సి పి, సి ఐ ఎస్ ఐ లు చేరుకుని క్షతగాత్రులను ఆంబులేన్స్ ద్వారా అసుపత్రికి పంపించి రోడ్డు ట్రాఫిక్‌ను క్లీయర్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో జవాన్ మృతి

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: రెండు బైక్‌లు ఢీకొన్న సంఘటనలో జవాన్ మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండల పరిధిలోని పీర్లపల్లి గ్రామ చౌరస్తాలో సోమవారం జరి గింది. దసరా పండుగ సందర్భంగా గత నెల రోజులుగా క్రితం స్వగ్రామమైన కొండాపూర్‌కు వచ్చినట్లు వారు తెలిపారు. ఈ క్రమంలో మృతుడు సోమవారం తన వ్యక్తిగత పనుల నిమిత్తం సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండల కేంద్రానికి వచ్చి తన స్వ గ్రామానికి తిరిగి వెల్లుతున్న క్రమంలో పీర్లపల్లి గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న రెండె మోటార్ సైకిళ్లు ఒకదానికి ఒకటి బలంగా ఢీ కొట్టడంతో ఆర్మీ జవాన్ సంఘటన స్థలంలోనే మృతి చెందినట్లు వారు తెలిపారు. మహబూబ్‌నగకు చెందిన మరో బైకిస్టు రామలింగం(26) తీవ్రగాయాలకు గురయ్యాడు. కాగా ఆర్మీ జవాన్ మృతితో కొండాపూర్‌లో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

సిఎం జన్మదినం సందర్భంగా అమ్మవారికి కాంగ్రెస్ నేతల ప్రత్యేక పూజలు

ప్రజాపక్షం/మనోహరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మనోహరా బాద్ మండలం కళ్లకల్ గ్రామంలోని బంగారమ్మ దేవాల యంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి ఆధ్వ ర్యంలో ఆదివారం స్థానిక నాయకులు ఆలయానికి చేరుకుని అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్ల జీవించాలని, రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని అమ్మవారిని ప్రార్థిం చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జూపల్లి మల్లారెడ్డి, ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, కళ్లకల్ గ్రామ సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజు గౌడ్, ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ పాల్గొన్నారు.

కుల బహిస్కరణ చేసి, వృత్తి చేసుకోకుండ అడ్డు-కుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు.

ప్రజాపక్షం/హుస్నాబాద్ : తాటి చెట్లు ఎక్కకుండ తన ఇంట్లో జరుగు కార్యక్రమాలకు ఎవ్వరిని రానివ్వకుండ తనను కులం నుండి బహిస్కరించి తనను అవమానిస్తున్నారని వారిపై చట్టప రమైన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని పూదరి హరికృష్ణ హుస్నాబాద్ ఎక్సైజ్ సి ఐ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ జనగాం గ్రామానికి చెందిన పూదరి హరికృష్ణ ఆక్కన్నపేట మండల మలిచెరువు తండలోని తాటి ఎక్కుతూ తన కుటుంబాన్ని పోశించుకుంటున్నానని తెలి పారు. సంఘంలో ఉండాలంటే పది వేల కట్టాలని సంఘం పెద్దలు చెప్పడంతో 10వేల కట్టి తెలినారు. తదనంతరం తన నాయనమ్మ చనిపోగా గౌడ కుల పెద్దలు కలస్తులు ఎవ్వరు రాకుండ సంఘం సభ్యులు అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సంఘంలో ఉండాలంటే 20 వేలు కడితేనే నిన్ను సంఘంలోకి తీసుకుంటామని కుల పెద్దలు చెప్పారు. నాకు సంఘంలో కి రాకుండ తాళ్లు ఎక్కకుండ అడ్డుకుని ఇబ్బందు లకు గురి చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కొరారు.

ఓటరు జాబితాలో పేరు గల్లంతైన అర్హులైన ఓటర్లకు మరో అవకాశం

కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

ప్రజాపక్షం / జనగామ :
ప్రత్యేక ఓటరు జాబితా సవరణ 2026లో భాగంగా గైర్హాజరు, వలస వెళ్లిన, మరణించిన , డూప్లికేట్‌గా గుర్తించి ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు చేర్చని అర్హులైన ఓటర్లకు భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలిపారు. ఈ అవకాశాన్ని సంబంధిత ఓటర్లు సద్వినియోగం చేసుకొని ఎలక్ట్రోరల్ ఫొరాలను తిరిగి పూర్తి చేసి బిఎల్‌ఓలకు అందజేయాలన్నారు. సోమవారం వారొక ప్రకటన చేస్తూ గైర్హాజర్, మరణం, డూప్లికేట్‌గా గుర్తించినప్పటికి ఎలక్ట్రోరల్ ఫొరాలు అందని ఓటర్ల బూత్‌వారీగా జాబితాలను సబంధిత పోలింగ్ కేంద్రాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థల కార్యాలయాలు, ఇతర ముఖ్యమైన బహిరంగ ప్రదేశాల్లో మరోసారి ప్రదర్శించడం జరిగిందన్నారు. ఓటరు నివాసం మారకుండా అదే ప్రాంతంలో ఉన్నట్టయితే గతంలో ఎలక్ట్రోరల్ ఫొరం సమర్పించడానికి గల కారణాలను పేర్కొంటూ నిర్దేశిత అనుబంధంబి ప్రకటనతో పాటు పూర్తి చేసిన సంతకం చేసిన పారాన్ని సంబంధిత ఇఆర్ఓ, ఎఈఆర్ఓ,బిఎల్ఓకు స్వయంగా అందచేవచ్చునన్నారు. అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బచ్చన్నపేటను కరువు మండలంగా ప్రకటించాలి

మాజీ ఎంపీ బూర నర్సయ్య

ప్రజాపక్షం/బచ్చన్నపేట: జనగామ జిల్లాలోనే అతిపెద్ద మండలమైన బచ్చన్నపేటను కరువు మండలంగా ప్రకటించాలని మాజీ ఎంపీ, బీజేపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర నర్సయ్యగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపితే 60 శాతం నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా అధ్యక్షుడు సొడ రమేష్, నాయకులు ఉమారాణి, రమేష్, శ్రీనివాస్, మహేష్, సోమి రెడ్డి, గద్ద రాజు, సర్పంచ్‌లు సిద్దులు, సందీప్, నాయకులు సురేష్, గణేష్, కిరణ్, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుడి కుటుంబాన్ని పరామర్శించిన బూర

మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు వేముల లక్ష్మణ్‌గౌడ్ కుటుంబ సభ్యులను మాజీ ఎంపీ, బీజేపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. బూర నర్సయ్యగౌడ్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. వారికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు పాల్గొన్నారు.

ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాపక్షం/జనగామ టౌన్: తెలంగాణ మైనార్టీస్ స్టడీ సర్కిల్ అండ్ కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో మైనార్టి వర్గాలకు చెందిన పేద, అర్హులైన అభ్యర్థులకు పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ, టీజీపీఎస్సీ గ్రూప్ 1, 2, 3, 4 పోటీ పరీక్షల కోసం ఉచిత స్టడీ మెటీరియల్, పుస్తకాలు అందించనున్నట్లు జిల్లా మైనార్టి సంక్షేమ అదికారి డా. ఎస్ మురళీధర్‌రావు తెలిపారు. అర్హులైన జనగామ జిల్లా అభ్యర్థులు అవసరమైన ధ్రువపత్రాలతో జిల్లా మైనార్టి సంక్షేమ కార్యాలయంలో ఈనెల 12వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు గుండ్రాతిమడుగు విద్యార్థులు

ప్రజాపక్షం/మహబూబాబాద్: ఈ నెల 13 నుండి 15 వరకు కరీంనగర్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి ఎస్‌జిఎఫ్ బాస్కెట్ బాల్ పోటీలకు 17 సంవత్సరాల బాస్కెట్ బాల్ విభాగం లో గుండ్రాతిమడుగు జెడ్‌పి హెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన బి. కావ్య,బి. మౌనిక,జి. వినయ్ ఎంపిక అయినట్లు హెచ్ఎం కె. జానయ్య పిడి కమల్ కిషోర్ తెలిపారు. వీరి ఎంపిక పట్ల ఉపాధ్యాయ బృందం బద్రు ,యాదగిరి, సురేష్, మహేష్, శ్రీధర్, రామ్ సింగ్ ,రమ, శోభ రాణి ,బాబు హర్షం వ్యక్తం చేశారు.



పరకాలకు వెలుగులు నింపడమే లక్ష్యం

బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి



ప్రజపక్షం/పరకాల: వ్యాపార, వాణిజ్య తదితర రంగాల్లో వెనుకబడుతున్న పరకాల పట్టణానికి కొత్త వెలుగులు తీసుకురావడమే తన లక్ష్యమని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పరకాల అభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.సోమవారం పరకాల పట్టణంలోని పద్మశాలి భవనంలో పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరకాల ప్రీమియర్ లీగ్ (పీపీఎల్) క్రికెట్ క్రీడాకారుల వేలం పాటను ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మద్యం, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు పీపీఎల్ నిర్వహిస్తున్న నిర్వాహకులు చిన్ను, రాజేష్ లను అభినందించారు.పరకాల పట్టణ అభివృద్ధిపై మాట్లాడుతూ.. పట్టణంలో అభివృద్ధి, వ్యాపార అవకాశాల విస్తరణ కోసం అనేకమంది వ్యాపార వర్గాలు తనను సంప్రదిస్తున్నారని తెలిపారు.ఈ మాటలో రాజకీయాలు లేవంటూనే రాజకీయంగా తన ప్రత్యర్థులకు తాను ఈ ప్రాంతం నుండి రాజకీయాలలో ఉండనున్నట్లు చెప్పకనే చెప్పినట్లు తనదైన పద్ధతిలో వివరించడం కోసమెరుపు.అయితే ఆదివారం రాత్రి పరకాలలో జరిగిన పోచంపల్లి స్పోర్ట్స్‌లీ చింపివేతకు సంబంధించి శ్రీనివాసరెడ్డి వివరణ కోసం ప్రయత్నించగా అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానంటూ ముక్తసరిగా సమాధానం ఇచ్చారు.

ఆధునిక వ్యవసాయంపై నేడు రైతు మేళా



ప్రజాపక్షం /జనగామ : జిల్లాలోని రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతను చేరువ చేయడంతో పాటు, నూత సాగు పద్ధతులు, అధిక దిగుబడులు సాధించే విధానాలు, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలపై అవగాహన కల్పించేందుకు ఈ నెల 10 జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచె మినీ స్టేడియంలో జిల్లా స్థాయి రైతు మేళా 2026 నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ సౌజన్యంతో చేపట్టనున్న ఈ రైతు మేళా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని, వ్యవసాయ రంగంలో వస్తున్న అధునిక మార్పులు, సాంకేతిక పరిజ్ఞానం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు విధానంపై రైతులకు అవగాహన కల్పించడమే ఈ మేళా ప్రధాన ఉద్దేశ్యమన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేస్తారని, రైతులకు ఒకే వేదికపై వివిధ వ్యవసాయ అనుబంధ, రంగాలకు సంబంధించిన సమాచారం, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉండేలా జిలాల కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం చేపడతామన్నారు. **బాలికల వసతి గృహాల్లో నాన్ టీచింగ్ పోస్టుల భర్తికి ధరఖాస్తులు**
జనగామ జిల్లాలోని ఆదర్శ టిజిఎంఎస్ బాలికల వసతి గృహాలు, కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న నాన్ టిచింగ్ పోస్టులకు ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారి సందీప్‌కుమార్ ఝా తెలిపారు. నెలసరి వేతనం 9వేల 750 రూపాయలుగా ఉంటుందని అటెండర్ 10వ తరగతి వరకు, అసిస్టెంట్ కుక్ 7వ తరగతి ఉత్తీర్ణత సాధించాలన్నారు. సంబంధిత కెజివిబి ఉన్న ప్రాంతాల వారికి స్థానిక హ్యాబిటేషన్‌లో మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. పై పోస్టుల కోసం ఈ నెల 13వ తేదీ వరకు ధరఖాస్తులు చేసుకోవాలని, 15న జరిగే పరీక్షకు హాజరు కావాలన్నారు.

30 లక్షలు పరిహారం అందించాలి

ప్రజావాణిలో కుల సంఘాల వినతి



ప్రజాపక్షం/మహాదేవపూర్: ఇసుక లారీ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు 30 లక్షలు పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు అధికారులకు వినతి పత్రాన్ని అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో నిర్వహిస్తున్న ఇసుక క్వారీల నుండి నిరంతరం ఇసుక తరలించే క్రమంలో ప్రజలు తీవ్రిబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.లారీల ద్వారా వెలువడే దుమ్ము ధూళి,రోడ్డు ప్రమాదాల వద్ద ప్రజల ప్రాణాలకు గ్యారంటీ లేకుండా ఉందని ఆవేదన వ్యక్తం చేసారు.లారీల ప్రమాదాల్లో కుటుంబ పెద్దను కోల్పోయిన పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని డిమాండ్ చేసారు.లారీల వేగాన్ని నియంత్రించి రహదారి భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు.క్వారీనిర్వహణపై అధికారులు నితరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిస్ నాయకుడు బెల్లంపెల్లి సురేష్,ఆర్టిఐ సంఘం మండల ప్రధాన కార్యదర్శి చితకుంట్ల రామదాసు,నేతకాని సంఘం అధ్యక్షుడు గోగుల నాగేందర్,ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి అమీన్,మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు చాగర్లరాజు,చింతకుంట్ల సతీష్,అడపలచ్చయ్య,చితకుంట్ల సాయి,కొలుగూరి సుమన్,లింగాల సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో ఆర్టీఐ సాధన కమిటీ వార్షికోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/భూపాలపల్లి : సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రెండో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమృత వర్షిణి వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జాతీయ అధ్యక్షుడు చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ వేడుకల్లో వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేయడంతో పాటు అన్నదానం చేశారు.
ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తోట సురేష్ మాట్లాడుతూ, సమాజంలో పారదర్శకతను పెంపొందించేందుకు సమాచార హక్కు చట్టం ఒక శక్తివంతమైన సాధనమని అన్నారు. ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కమిటీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. గతంలో చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలను సమీక్షించుకుంటూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. సంస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధులు, స్టేట్ కన్వీనర్ డాక్టర్ కిఫాయత్ ఎండీ, రాష్ట్ర కార్యదర్శి లావుడియా రఘు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మారెల్లి కిరణ్, జిల్లా కన్వీనర్ కాసాని దేవేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు రఘుపతి, జిల్లా కార్యదర్శి రావుల రమేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి నార్ల హరిబాబు, భూపాలపల్లి మండల అధ్యక్షుడు మార్కపురి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ చుక్కా సత్తయ్య సేవలు చిరస్మరణీయం

జంగిటి సిద్దులు

ప్రజాపక్షం/బచ్చన్నపేట: ఒగ్గు కథ కళారంగానికి విశేష సేవలు అందించి, కళా సామ్రాట్ గుర్తింపు పొందిన డా. చుక్క సత్తయ్య సేవలు చిర స్మరణీయమని జంగిటి సిద్దులు అన్నారు. డా. చుక్కా సత్తయ్య 9వ వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుమార్, కరుణాకర్, శివప్రసాద్, వెంకట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతి

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలంలోని నారాయణ పురం గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై మాసపేట చంద్రారెడ్డికి చెందిన పాడి ఆవు మృతి చెందింది. దీని విలువ సుమారు రూ.90వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపారు. ఆవుపైనే ఆధారపడి జీవిస్తున్న తనకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు పరిశీలించి తగిన పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ లైన్‌మెన్ రాములు, వెటర్నరీ అధికారి శ్రీనివాస్ ఘటన స్థలాన్ని పరిశీలించారు. పలువురు రైతులు మల్లారెడ్డి, ముత్యం రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, సుధాకర్, రాజిరెడ్డి, తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

